ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షతలు



అయోధ్య రామయ్య అక్షతల వితరణలో పాల్గొన్న పులిగొళ్ల శ్రీనివాస్‌యాదవ్



అయోధ్య నుంచి తీసుకొచ్చిన అక్షతలను ఇంటింటికీ అందజేసిన రామభక్తులు

కూకట్‌పల్లి: అయోధ్య రామయ్య ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గానికి వచ్చిన అయోధ్య రామయ్య అక్షతలను ఇంటింటికీ వెళ్లి వితరణ చేశారు. ఈ అక్షతలు ప్రతి ఒక్కరికి చేరాలనే ఉద్దేశంతో అయోధ్య ట్రస్టు వారు దేశంలో ప్రతి గడపకి అందేలా ఈ కార్యక్రమం చేపట్టారని నిర్వాహకులు తెలిపారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నం.5లో అక్షతలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, పి. సాయినాథ్‌రెడ్డి, సునీత, వాణి, గుణవతి, పద్మ, డి.లక్ష్మి, విజయశ్రీ, శ్రీలత, సాయినాథ్, లక్ష్మి, సంతోష్, రాజిరెడ్డి, తేజసాయి, తేజ, తుల్జారామ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవివేకానందనగర్‌లో...

మోతీనగర్: అయోధ్య మందిరంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని అక్షింతలు అల్లాపూర్ డివిజన్ శ్రీవివేకానందనగర్ నుంచి వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోమవారం మేడ్చల్ అర్బన్ జిల్లా సెక్రటరీ పులిగొళ్ల శ్రీనివాస్‌యాదవ్, అల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ, ప్రసన్నాంజనేయులు, ఆవుల ఆంజనేయులు కేశవరావు, శ్రీనివాస్, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బండి రమేష్



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న జగదీశ్వర్‌గౌడ్, ఏకాంత్‌గౌడ్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వివిధ పార్టీల నాయకులు సోమవారం తమ పార్టీల పెద్దలను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీని బీఆర్‌ఎస్ నాయకులు, ఆలయాల కమిటీలు, కాలనీ అసోషియేషన్ ప్రతినిధులు కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేలండర్లను ఆయన ఆవిష్కరించారు. అదే విధంగా రెండు నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌లు బండి రమేష్, జగదీశ్వర్‌గౌడ్, నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. – కూకట్‌పల్లి జోన్ బృందం





కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు పండాల సతీష్‌గౌడ్,సబిహా బేగం



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు నార్నే శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్‌గౌడ్





కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు



టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగంకు శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళా నాయకులు



సిఎస్ఐ చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న సంజీవరావు, పాస్టర్ ఎడ్వర్డ్ రాజేందర్ తదితరులు



నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని కేలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మహిళా నాయకులు

భాషా పండితుల పదోన్నతుల సమస్య పరిష్కరించండి



మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ నాయకులు

కూకట్‌పల్లి: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సోమవారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో భాషా పండితులు 20 ఏళ్లుగా పదోన్నతులు రాక రిటైర్ అవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆందోళన చేస్తున్న భాషా పండితులకు పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరామని తెలిపారు. సమస్యను విన్న మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించి సమస్యను కేబినెట్ మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేకూర్చే విధంగా సహకరిస్తానని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా, రాష్ట్ర కోశాధికారి వీఎస్‌ఎసీఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవికి సారె సమర్పణ

మోతీనగర్: వివేకానందనగర్‌లోని గోదాదేవి అమ్మవారి పుట్టిన రోజు తిరు నక్షత్రం సందర్భంగా సోమవారం గోదాదేవి అమ్మవారికి విష్ణు లలిత సహస్ర భక్త బృందం దుర్గమ్మ పోచమ్మ నాగదేవత ఆలయం నుంచి ఊరేగింపుగా తరలి వెళ్లి గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ పులిగొళ్ల శ్రీనివాస్‌యాదవ్, కమిటీ సభ్యులు శ్రీనివాస్, బొంత హరికృష్ణ, ఆవుల ఆంజనేయులు, ప్రసన్నాంజనేయులు, తుంగం శ్రీనివాస్, కలవల ఏడుకొండలు, జయమ్మ గారి శ్రీను, సైదయ్య, వెంకటేశ్వరరావు, ప్రకాష్‌రావు, రామారావు, రాజేశ్వరి, సుజాత, వరలక్ష్మి, నాగ వరలక్ష్మి, లక్ష్మిప్రమీలలు పాల్గొన్నారు.



గోదాదేవి అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా సారె సమర్పించిన భక్త బృందం

అవకతవకలపై విచారణ జరిపించండి



ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని ప్రవేటు యూనివర్సిటీలలో జరిగే అవకతవకలపై విచారణ జరిపించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి గ్రీటింగ్ కార్డును అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యూజీసీ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా కొనసాగుతున్న ప్రవేటు వర్సిటీలపై విచారణ జరిపి రద్దు చేయాలని కోరారు. గత ప్రభుత్వం అనుమతించిన ప్రవేటు వర్సిటీలలో ఉద్దేశపూర్వకంగానే రిజర్వేషన్లను పాటించలేదని ఈ విద్య సంవత్సరం నుంచి రిజర్వేషన్లు అమలు చేయాలని గవర్నర్‌ను కోరానన్నారు.

ఘనంగా జానకీ రామరాజు జన్మదిన వేడుకలు





కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానకీరామరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న జగదీశ్వర్‌గౌడ్, బండి రమేష్

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జానకీరామరాజు జన్మదిన వేడుకలు సోమవారం ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జానకీరామారాజు మాట్లాడుతూ... హైదర్‌నగర్ డివిజన్‌లో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా తాను కృషి చేస్తానని తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్, కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ బండి రమేష్, నాయకులు బోసిరెడ్డి, రంగనాథరాజు, గోవిందరాజులు, మురళీధర్ రావు, కృష్ణారెడ్డి, సుబ్బరాజు, రవి, సంజీవ రెడ్డి, ఎస్‌వీఎస్ రాజు, రామచంద్రరాజు, నాని, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

బాలానగర్: కూలి పనికి వెళ్లిన ఓ గృహిణి విద్యుదాఘాతానికి మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. శాంతయ్య, ఎల్లమ్మ(43)దంపతులు గౌతమ్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. బ్రహ్మయ్య అనే వ్యక్తి దగ్గర ఎల్లమ్మ పనికి వెళ్లింది. పనిచేసుండగా విద్యుదాఘాతానికి గురై కిందపడి పోయింది. వెంటనే ఆమెను సమీపంలోని ఆస్పత్రికి తరలించగా మృతి చెందింది. మృతురాలి భర్త శాంతయ్య ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోటెత్తిన భక్తులు

మోతీనగర్: అల్లాపూర్, మూసాపేట డివిజన్‌లలో పలు దేవాలయాల్లో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అల్లాపూర్ డివిజన్‌లోని శ్రీ వివేకానందనగర్‌లోని శ్రీభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, అయ్యప్ప దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయంతో పాటు పర్వత్‌నగర్‌లోని పర్వతవర్ధిని శివాలయం, రామారావునగర్‌లోని శివపార్వతి హనుమాన్ నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మూసాపేట డివిజన్ పాండురంగనగర్‌లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, కబీర్‌నగర్‌లోని శివరామాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఎస్కీ అభివృద్ధికి కృషి చేస్తాం

రాయదుర్గం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా('ఎస్కీ')లో వేడుకలు నిర్వహించారు. ఎస్కీ అభివృద్ధికి కృషి చేస్తామని, కస్టమర్ సేవలను అందించేలా చూస్తామని ఎస్కీ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎస్ లక్ష్మీకాంత రావు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వరరావు మాట్లాడుతూ ఎస్కీలో ఈ ఏడాది టెక్నో హబ్‌ని ప్రారంభిస్తామన్నారు. సైబర్ సెక్యూరిటీ, ఆర్బిట్రేషన్‌లో సర్టిఫికేట్ కోర్సులను ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

స్కిల్ యూనివర్సిటీ యోచనను స్వాగతిస్తున్నాం

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనను స్వాగతిస్తున్నామని టీపీసీసీ అధికార ప్రతినిధి, ఓయూ విద్యార్థి నేత చనగాని దయాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీలు, పీజీలు పూర్తి చేసినా ఉద్యోగ, ఉపాధి లభించక నిరుద్యోగులుగా మారుతున్నారని తెలిపారు. డిగ్రీ స్థాయి నుంచే కొలువుల దిశగా సీఎం రేవంత్‌రెడ్డి స్కిల్ వర్సిటీ ఏర్పాటు ఆలోచనతో నిరుద్యోగ సమస్యకు కొంత మేర పరిష్కారం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో విద్యకు ప్రాధాన్యమివ్వగా ప్రత్యేక రాష్ట్రం అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ పార్టీ బార్లు, వైన్స్ షాపులకు ప్రాధాన్యతనిచ్చి యువతను మత్తులో తాగుబోతులుగా మార్చారని ఆరోపించారు. కరెంట్ బిల్లులు చెల్లించలేని ఆర్థిక దుస్థితిలో ప్రభుత్వ వర్సిటీలు ఉండగా విద్యార్థుల నుంచి రూ. లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్న ప్రవేటు వర్సిటీలు కళకళలాడుతున్నాయన్నారు.

రంగురంగుల ముగ్గులు



హైదర్‌నగర్ డివిజన్ శ్రీనివాస్‌నగర్ కాలనీలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మహిళలు అందమైన ముగ్గులు వేశారు. తెల్లవారుజామున ముగ్గులు వేసిన అనంతరం ఇలా అపార్ట్‌మెంట్ వాకిలి ముందు కూర్చుని సేదతీరుతున్నారు. – భాగ్యనగర్‌కాలనీ

అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు కిషోర్‌కుమార్ పోలాకి తదితరులు



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ధరిత్రి ఫౌండేషన్ నిర్వాహకులు

మూసాపేట: భగీచసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కిషోర్‌కుమార్ పోలాకి ఆధ్వర్యంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా అభాగ్యులకు దుప్పట్లు, ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్ పోలాకి మాట్లాడారు. నగరంలో చలి తీవ్రత బాగా పెరగడం వల్ల హైదరాబాద్ నగరంలోని రోడ్డు, ఫుట్‌పాత్‌లపై పడుకునే అభాగ్యులు, పేదవారు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. వారిని వెంటనే షెల్టర్ జోన్‌లకు తరలించాలని జీహెచ్‌ఎంసీ అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుల గణేష్‌రెడ్డి, కుమార్ నాయక్, కొల్లి వెంకట్,ఫౌండేషన్ సభ్యులు రట్టి భీమరాజు, కె.మురళి, రట్టి గజపతి, రేగాల తమ్మి నాయుడు, రట్టి నవీన్, రట్టి సాయిరాం, రట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

ధరిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మోతీనగర్: నూతన సంవత్సరం సందర్భంగా ధరిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. చీర్స్ ఫౌండేషన్ నిర్వాహకులు కైత్లాపూర్, అమీర్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి తదితర ప్రాంతాల్లో అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ.. ధరిత్రి ఫౌండేషన్ ద్వారా పేదలు, అనాథలకు సేవ చేయటం చాలా సంతృప్తి, ఉత్తేజాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరసింహ, ఆంజనేయులు, శ్రీనివాస రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

న్యూ అపోస్థలిక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



కానుకలను అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

మూసాపేట: మూసాపేట డివిజన్ జనతానగర్‌లోని న్యూ అపోస్థలిక్ చర్చిలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చి పెద్దల కోరిక మేరకు ప్రభుత్వం తరపున క్రిస్మస్ కానుకలను క్రైస్తవులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు శాంసన్, సురేష్, నాయకులు రవిసింగ్, వెంకట్‌స్వామి, జైరాజ్, అరుణ్, డేవిడ్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

మనువాద మాఫియా రాజకీయాలను ఓడించాలి



లిబర్టీ: మహర్ రెజిమెంట్ వీరుల పోరాట స్ఫూర్తితో మనువాద మాఫియా రాజకీయాలను ఓడించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమాజానికి పిలుపునిచ్చారు. సోమవారం భీమా కోరేగావ్ మహర్ రెజిమెంట్ శౌర్య దివాస్ 206 విజయోత్సవాల సందర్భంగా ట్యాంక్‌బండ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన పార్టీ కార్యకర్తలు నిర్వహించిన ప్రదర్శనలో కృష్ణ స్వరూప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.ఎల్.రాజు, పార్టీ గ్రేటర్ అధ్యక్షుడు మద్దెల ప్రవీణ్‌కుమార్, గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇటికాల గణేష్, పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బుంగా జయరాజు, నాయకులు సి.హెచ్.కరుణాకర్, ఎన్. రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

మహా పడిపూజ మహోత్సవం



మారుతీనగర్‌లో జరిగిన మహాపడి పూజలో పాల్గొన్న భక్తులు

మూసాపేట: మూసాపేట డివిజన్ మారుతినగర్‌లో సోమవారం అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. శంకర్‌రెడ్డి గురుస్వామి భజన మండలి ఆధ్వర్యంలో శరణుఘోషతో కాలనీ వీధులు మార్మోగాయి. స్వామియే శరణం అయ్యప్ప... అంటూ కాలనీవాసులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, పి. బాబూరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాశ్చాత్య పోకడలకు పోకుండా కాలనీవాసులు అందరూ ఆధ్యాత్మిక వేడుకలో ఉండటం అభినందనీయమని అన్నారు. ఇలాగే ప్రతి కాలనీలో కూడా భక్తిమార్గంలో నడవాలని కోరారు.

